



EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4 PM

www.suryaa.com

సోమవారం

03-03-2025

పేజీలు: 02




## అకాశ్ ఆనంద్‌కి షాక్ ఇచ్చిన మాయావతి

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి సంచలన ప్రకటన చేశారు. తన మేనల్లుడు అకాశ్ ఆనంద్‌ను పార్టీకి సంబంధించిన అన్ని కీలక పదవుల నుంచి తప్పిస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడుగా ఉన్న అకాశ్ తండ్రి ఆనంద్ కుమార్‌తో పాటు రాజ్యసభ సభ్యుడు రామ్ జీ గౌతమ్‌ను బీఎస్పీ జాతీయ సమన్వయకర్తలుగా నియమించారు. లక్నోలో ఆదివారం జరిగిన పార్టీ అఫీస్ బేరర్ల సమావేశంలో మాయావతి కీలక ప్రకటనలు చేశారు. తాను బతికున్నంత వరకూ పార్టీలో తన రాజకీయ వారసుడంటూ ఎవరూ ఉండరని ఆమె స్పష్టం చేశారు. మార్చి 15న నిర్వహించనున్న పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి వేడుకలకు సంబంధించిన ప్రణాళికలను వివరించారు. కాన్షీరామ్ సిద్ధాంతాలను పార్టీ ఎప్పటికీ నిబద్ధతతో పాటిస్తుందని చెప్పిన మాయావతి.. తనకు పార్టీయే ముఖ్యమని, ఆ తర్వాతే కుటుంబమని పేర్కొన్నారు. పార్టీ విధానాలకు హాని కలిగించేలా తన పేరును ఎవరైనా దుర్వినియోగం చేస్తే వెంటనే తొలగిస్తామని ఆమె హెచ్చరించారు.




## ఛావా తెలుగు ట్రైలర్ రిలీజ్

గతనెలలో హిందీ రిలీజైన 'ఛావా' సినిమా బాక్సాఫీస్ దగ్గర వండర్స్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించి దూసుకెళ్తోంది. ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయబోతున్నారు. ఈ మేరకు తెలుగు ట్రైలర్ తాజాగా విడుదల చేశారు. 'ఉరి', 'సర్దార్ ఉద్దమ్ సింగ్' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు కాస్త పరిచయమైన విక్కీ కౌశల్.. 'ఛావా'లో మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ కుమారుడిగా నటించాడు. రష్మిక హీరోయిన్. పీరియాడికల్ కాన్సెప్ట్ తో తీసిన ఈ చిత్రాన్ని ఉత్తరాది ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్.. తెలుగులో ఛావా చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. మార్చి 7న అంటే ఈ వీకెండ్ లో మూవీ రిలీజ్. 3 నిమిషాలున్న ట్రైలర్.. మంచి పవర్ ఫుల్ గా ఉంది. మీరు ఓ లుక్కేసేయండి.



## ట్రంప్‌తో మరోసారి భేటీకి సిద్ధమే: జెలెన్‌స్కీ

ఉక్రెయిన్‌కు యూరోపియన్ యూనియన్ నేతల నుంచి మద్దతు వస్తున్న వేళ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరో కీలక ప్రకటన చేశారు. అమెరికా అధ్యక్షుడు ఆహ్వానిస్తే మరోసారి భేటీకి వెళ్తానని జెలెన్‌స్కీ చెప్పకొచ్చారు. అమెరికాతో డీల్‌కు తాను సిద్ధంగా ఉన్నట్టు చెప్పకొచ్చారు. దీంతో, ఆయన ప్రకటనపై ట్రంప్ ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా వీడియోలో మాట్లాడుతూ.. 'అమెరికాతో మేము సత్సంబంధాలను కాపాడుకోగలం. తీవ్రమైన, నిజమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో మరోసారి భేటీ అయ్యేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. నిర్మాణాత్మక సంభాషణ కోసం ఆహ్వానిస్తే తప్పకుండా ట్రంప్‌ను కలుస్తాను. అలాగే, ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఇరువర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదిరితే సంతకం చేస్తాను.




## భారీగా పెరిగిన బిట్‌కాయిన్ విలువ

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత.. క్రిప్టో కరెన్సీ విలువ అమాంతం పెరిగిపోతూనే ఉంది. దేశాన్ని ప్రపంచ క్రిప్టో కరెన్సీకి రాజధానిగా మారుస్తానని, క్రిప్టో రిజర్వ్‌ను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. దీంతో బిట్‌కాయిన్‌తో సహా.. అనేక క్రిప్టో కరెన్సీల విలువ మరింత పెరిగిపోయింది. డొనాల్డ్ ట్రంప్ ప్రకటనతో బిట్‌కాయిన్ ధర 91,000 డాలర్లను (సుమారు రూ.80 లక్షలు) దాటింది. ఎక్స్ఆర్‌పీ, సోలానా, కార్డానో, ఈథర్ ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. ఎంఎస్టీఆర్, కాయిన్, హెచ్ఓఓడీ, ఎంఏఆర్ఏ, ఆర్ఐఓటీ వంటి క్రిప్టో లింక్డ్ స్టాక్‌లు కూడా బుల్లిష్ బిడ్‌లను చూసే అవకాశం ఉంది. మార్చి 7న ట్రంప్ క్రిప్టో సమ్మిట్‌ను నిర్వహిస్తారని వైట్ హౌస్ శుక్రవారం ప్రకటించడంతో క్రిప్టో ధరలు జీవిత కాల గరిష్టాలకు చేరుకోవడం ప్రారంభించాయి. సమ్మిట్‌కు ప్రముఖ వ్యవస్థాపకులు, సీఈఓలు, క్రిప్టో పరిశ్రమకు చెందిన పెట్టుబడిదారులు హాజరయ్యే అవకాశం ఉంది.



## 97వ ఆస్కార్ విజేతల పూర్తి జాబితా..

# ఉత్తమ చిత్రం అనోరా



97వ ఆస్కార్ అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఘనంగా జరిగాయి. ముందుగా అనుకున్న సమయం కంటే కాస్త ఆసల్యంగానే అవార్డుల ప్రకటన ప్రారంభమైంది. అవార్డుల కోసం హాలీవుడ్ టాప్ నటీనటులతో పాటు సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. రెడ్ కార్పెట్‌పై సరికొత్త ట్రెండీ దుస్తుల్లో వారందరూ మెరిశారు. అమెరికాకు చెందిన 'అనోరా' ఉత్తమ చిత్రంగా ఆస్కార్-2025 అవార్డ్‌ను దక్కించుకుంది. అయితే ఇదే చిత్రంలో నటించిన మైకేలా మాడిసన్ రోస్‌బర్గ్ ఉత్తమ హీరోయిన్‌గా అవార్డ్ అందుకుంది. ఉత్తమ దర్శకుడిగా సీన్ బేకర్ (అనోరా) దక్కించుకున్నారు. ఉత్తమ నటుడిగా ఆడ్రిన్ బ్రాడీ అందుకున్నారు. ది బ్రూటలిస్ట్ అనే చిత్రంలో ఆయన నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపిన 'డ్యూన్: పార్ట్2' చిత్రం కూడా రెండు విభాగాల్లో అవార్డ్స్‌ను అందుకుంది. ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది.

ఆస్కార్ విజేతలు- 2025

ఉత్తమ చిత్రం — (అనోరా)
ఉత్తమ నటుడు — అడ్రియన్ నికోలస్ బ్రాడీ (ది బ్రూటలిస్ట్)
ఉత్తమ నటి — మైకేలా మాడిసన్ రోస్‌బర్గ్ (అనోరా)
ఉత్తమ దర్శకుడు —సీన్ బేకర్ (అనోరా)
ఉత్తమ సహాయ నటుడు — కీరన్ కల్కిన్ (ఏ రియల్ పెయిన్)
ఉత్తమ సహాయ నటి — జోసల్దానా (ఎమీలియా పెరెజ్)
ఉత్తమ సినిమాటోగ్రఫీ - లాల్ క్రాలే ( ది బ్రూటలిస్ట్)
ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే— పీటర్ స్ట్రాగన్ (కాన్‌క్లేవ్)
ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే — సీన్ బేకర్ (అనోరా)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్ — పాల్ టాజ్‌వెల్ (విక్‌డ్)
ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ — (ఫ్లో)
ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలిం- ఇన్ ద షాడో ఆఫ్ ద సైప్రెస్
ఉత్తమ మేకప్, హెయిల్‌స్టైల్ - ది సబ్‌స్టాన్స్
ఉత్తమ ఎడిటింగ్ - సీన్ బేకర్ (అనోరా)
ఉత్తమ ఒరిజినల్ సాంగ్ — "ఎల్ మాల్" (ఎమిలియా పెరెజ్)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ — నాథన్ క్రౌలీ,లీ శాండల్స్ (విక్‌డ్)
ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్— నో అదర్ ల్యాండ్
ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిం- ది ఓన్లీ గర్ల్ ఇన్ ది ఆర్కెస్ట్రా
ఉత్తమ సౌండ్ - డ్యూన్- పార్ట్2
బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ — డ్యూన్- పార్ట్2
ఉత్తమ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం- ఐ యామ్ నాట్ ఎ రోబోట్
బెస్ట్ ఒరిజినల్ స్కోర్ — డేనియల్ బ్లమ్‌బెర్గ్ (ది బ్రూటలిస్ట్)



## ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభం

ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. శాసన మండలిలో ఖాళీ అయిన రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఫిబ్రవరి 27న ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించిన ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమయింది. మొదట పోస్టల్ ఓట్లను లెక్కిస్తున్నారు. బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను కట్టలు కట్టి లెక్కించనున్నారు. మొత్తం చెల్లుబాటైన ఓట్లలో 50 శాతానికిపైగా వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. తొలి ప్రాధాన్యత ఓటుతోనే విజేత ఎవరో తెలకపోతే కౌంటింగ్ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉన్నది. వరంగల్-ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించిన నల్లగొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓకే కౌంటింగ్ హాల్‌లో 25 టేబుళ్లపై కౌంటింగ్ చేపట్లాడుతున్నారు.



### రూ.100 కోట్లు ఇచ్చిన ఆ హీరోతో

## అస్సలు నటించను


దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ సీనియర్ బ్యూటీ, ఆ సినిమాతో సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఆ తర్వాత నయనతారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం కేజీఎఫ్ స్టార్ యష్‌తో కలిసి టాక్సిక్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం పాన్ ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్, వివరాలను చాలా గోప్యంగా ఉంచారు.నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్‌గా నటించింది.

## మైక్రోసాఫ్ట్ సంచలన నిర్ణయం



మైక్రోసాఫ్ట్ స్కైప్ సేవల నిలిపివేతకు ఇటీవల గడువు ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ టీమ్స్‌ను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా మే 5 నుంచి స్కైప్ అందుబాటులో ఉండదని అధికారికంగా ప్రకటించింది. కస్టమర్ అవసరాలకు అనుగుణంగా ఉచిత వినియోగదారు కమ్యూనికేషన్ ఆఫర్లను క్రమబద్ధీకరించడానికి, ఆధునిక కమ్యూనికేషన్లు, సహకార కేంద్రం అయిన మైక్రోసాఫ్ట్ టీమ్స్ (ఉచితం) పై దృష్టి పెట్టడానికి మే 2025 లో స్కైప్ ను విరమించుకుంటున్నామని మైక్రోసాఫ్ట్ అధికారిక బ్లాగ్‌పోస్ట్‌లో ప్రకటించింది. అయితే ప్రస్తుత స్కైప్ వినియోగదారులు తమ డేటాను టీమ్స్ ప్లాట్‌ఫామ్‌కు మారాలని మైక్రోసాఫ్ట్ స్పష్టం చేస్తుంది. మైక్రోసాఫ్ట్ రాబోయే మూడు నెలల్లో స్కైప్ నుంచి టీమ్స్‌కు క్రమంగా మారాలని యోచిస్తోంది. టీమ్స్ ప్రారంభించినప్పటి నుంచి కంపెనీ ఈ మార్పును ప్రోత్సహిస్తోంది. స్కైప్ రిటైర్మెంట్ ప్రకటించిన బ్లాగ్ పోస్ట్‌లో కూడా రెండు ప్లాట్‌ఫారమ్‌లు ఒకేలాంటి అనేక లక్షణాలను అందిస్తున్నాయని, అలాగే టీమ్స్ అదనపు సామర్థ్యాలను అందిస్తాయని పేర్కొంది.

## మార్చి 7న ఓటీటీలోకి తండేల్



సాయిపల్లవి కథానాయిక. ఫిబ్రవరి 7న విడుదలైన ఈచిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి నాగచైతన్య కెరీర్‌లోనే మంచి కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఇప్పడీ చిత్రం ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. మార్చి 7 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. ఈ విషయాన్ని నెట్ ఫ్లిక్ ఎక్స్ వేదికగా తెలియజేసింది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# రేపే ఆస్ట్రేలియా vs ఇండియా సెమీ ఫైనల్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తుది దశకు చేరుకుంది. మరో మూడు మ్యాచ్‌ల్లో ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ ఎవరో తేలిపోనుంది ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా.. ఈ నాలుగు టీమ్స్‌లో ఏ జట్టు వరుసగా రెండు మ్యాచ్‌లు గెలుస్తుందో ఆ జట్టే ఛాంపియన్‌గా నిలుస్తుంది. ఇక టీమిండియా తొలి సెమీ ఫైనల్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ దుబాయ్ వేదికగా జరుగుతుందన్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాను సెమీస్‌లో ఓడిస్తే.. ఫైనల్‌లో సౌతాఫ్రికా లేదా న్యూజిలాండ్‌తో తలపడే అవకాశం ఉంది. ఫైనల్ చేరాలంటే ముందు సెమీస్‌లో ఆసీస్ అనే గండాన్ని టీమిండియా దాటాల్సి ఉంది. గతంలో పలు ఐసీసీ ఈవెంట్స్‌లో ఆస్ట్రేలియాను నాకౌట్ మ్యాచ్‌లలో ఓడించిన ఘనమైన రికార్డ్ టీమిండియాకు ఉంది. కానీ, 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో మాత్రం రోహిత్ సేన ఆసీస్ చేతుల్లో ఓటమి పాలైంది. దానికి ప్రతీకారం తీర్చుకుంటూ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో కంగారులను ఓడించాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు. మరి ఇన్ని భావోద్వేగాలతో మధ్య జరగబోయే ఈ మ్యాచ్‌కు టీమిండియా ఎలాంటి ప్లేయింగ్ ఎలెవన్‌తో బరిలోకి దిగబోతుంది? పిచ్ రిపోర్ట్ ఎలా ఉంది?




వర్షం వచ్చే అవకాశం ఉందా? రోహిత్ శర్మ టాస్ గెలిస్తే ముందుగా బ్యాటింగ్ తీసుకుంటాడా? ఫీల్డింగ్ తీసుకుంటాడా? ఏది తీసుకుంటే మంచిది అనే విషయాలు ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఈ మ్యాచ్ 2025 మార్చి 4న మంగళవారం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభం కానుంది. భారత క్రికెట్ అభిమానులు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారాన్ని చూడవచ్చు అలాగే జియోహాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ వస్తుంది. ఇక మ్యాచ్ జరిగే రోజు దుబాయ్‌లో ఉష్ణోగ్రత 24□C చుట్టూ ఉంటుందని అంచనా. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని, కానీ, మ్యాచ్ సాగుతున్న కొద్ది స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందని సమాచారం. ఒక వేళ రోహిత్ శర్మ టాస్ గెలిస్తే తొలుత బ్యాటింగ్ చేసేందుకు మొగ్గుచూపుతాడని తెలుస్తోంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా టీమిండియా కేవలం 250 పరుగుల టార్గెట్‌ను రక్షించుకోగలిగింది. సో.. సెమీస్‌లో కూడా రోహిత్ సేమ్ స్ట్రాటజీతో ముందుకు వెళ్లే ఛాన్స్ ఉంది.

టీమిండియా ప్లేయింగ్ 11(అంచనా): రోహిత్ శర్మ(కెప్టెన్), శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ షమీ. ఆస్ట్రేలియా ప్లేయింగ్ 11(అంచనా): మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్(కెప్టెన్), మార్నస్ లబుషేన్, అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మాక్స్వెల్, బెన్ డ్వార్షియస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.



## బ్యాడ్మింటన్ పోటీల్లో 'శ్రీ చైతన్య టెక్నో స్కూల్' హైదర్‌గూడ బ్రాంచ్ సత్తా !




ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడంలో మరియు నిర్వహించడంలో క్రీడలు గొప్ప పాత్ర పోషిస్తాయి. శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ క్రిడల పోటీలు నిర్వయించారు జోన్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడం ద్వారా అద్భుతమైన విజయాన్ని సాధించింది. మా విద్యార్థులు ప్రదర్శించిన అంకితభావం, కృషి మరియు క్రీడా స్ఫూర్తి నిజంగా ప్రశంసనీయం. వివిధ ఈవెంట్‌లలో వారి అత్యుత్తమ ప్రదర్శనలు మమ్మల్ని ఈ ప్రతిష్టాత్మక విజయానికి నడిపించాయి. శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ హైదర్‌గూడ బ్రాంచ్ పాఠశాలలో 9వ తరగతి బాడ్మింటన్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొహమ్మద్ రెహాన్ మరియు అర్జున్ కు స్కూల్ యాజమాన్యం మెమెంటో మరియు మెడల్స్ అందజేశారు. 7వ తరగతి విద్యార్థి వాలీ బాల్ పోటీలో ద్వితీయ స్థానం లో మొహమ్మద్ రైయాన్ అండ్ టీం కు స్కూల్ యాజమాన్యం మెమెంటో మరియు మెడల్స్ అందజేశారు. ఇది మా బ్రాంచ్‌కు అపారమైన గర్వాన్ని తెచ్చిపెట్టింది. ఈ విజయం మా విద్యార్థుల అవిశ్రాంత కృషికి, మా కోచ్‌ల మార్గదర్శకత్వానికి మరియు మా అధ్యాపకుల మద్దతుకు నిదర్శనం. వారి అద్భుతమైన విజయానికి పాల్గొన్న వారందరికీ అభినందనలు.



## కాంగ్రెస్ నేత హిమాని కేసులో బిగ్ ట్విస్ట్

కాంగ్రెస్ నేత హిమాని నర్వాల్ దారుణ హత్య హర్యానాలో తీవ్ర కలకలం సృష్టించింది. ఆమె హత్య కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో తాజాగా ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు ఢిల్లీకి చెందిన వ్యక్తి కాగా.. అతడు హిమానికి స్నేహితుడు అని తెలుస్తోంది. హర్యానాకు చెందిన కాంగ్రెస్ నేత హిమాని హత్య కేసులో సోమవారం ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి పేరును మాత్రం వెల్లడించలేదు. ఇక, పోలీసులు అతడి దగ్గర నుంచి హిమాని మొబైల్ ఫోన్, ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో నిందితుడిని పోలీసులు విచారిస్తున్నారు. విచారణలో భాగంగా హిమానికి స్నేహితుడి అని తెలిసింది. అత్యంత సన్నిహితుడిగా ఉన్నట్టు సమాచారం. హిమాని ఇంటికి దగ్గరలోనే నివాసం ఉంటున్నట్టు పోలీసులు తెలిపారు. హిమాని అతడిని బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసిందని ఆరోపణలు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. హర్యానాలోని రోహతక్ జిల్లాలో శనివారం హిమాని నర్వాల్ దారుణ హత్యకు గురయ్యారు. ఆమెను హత్య చేసిన అనంతరం సూట్ కేసులో మూటగట్టి ఓ నిర్మానుష ప్రాంతంలో మృతదేహాన్ని పడేశారు దుండగులు. సంప్లా బస్టాండ్ దగ్గర సూట్ కేసులో హిమానీ నార్వాల్ మృతదేహం ఉండటంతో స్థానికంగా కలకలం రేగింది. ఆ బస్టాండ్ వద్ద సూట్ కేసు పడి ఉండటంతో తెరిచి చూడటంతో ఈ దారుణం వెలుగు చూసింది. గతంలో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రలో ఆమె చురుగ్గా పాల్గొన్నారు. ఆమె మెడపై గాయాలుండటం కూడా ఇదే హత్యేనని అనడానికి మరింత బలం చేకూర్చుతోంది. ఇక, హిమాని నర్వాల్ హత్యపై దర్యాప్తు చేయడానికి పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. బాధితురాలి కుటుంబం ఢిల్లీలో ఉండగా, హిమాని నర్వాల్ హర్యానాలో ఒంటరిగా ఉంటుందని సాంప్లా డీఎస్పీ రజనీష్ కుమార్ తెలిపారు.

## గుండెల్లో గుబులు రేపుతున్న శివలీక ఒబేరాయ్



గుండెల్లో గుబులు రేపుతున్న ఈ జిలేబి బ్యూటీ ఎవరు? నవ్వులతో గిల్లేస్తోంది.. భంగిమలతో కాల్చేస్తోంది. కొంటెతనం కలబోసిన టెంప్టింగ్ క్వీన్ లా కనిపిస్తోంది. ఇంతకీ ఎవరీ అమ్మడు? అంటే.. పేరు శివలీక ఒబేరాయ్. బాలీవుడ్ లో అప్ కమింగ్ నటి. ఇప్పుడిప్పుడే వరుసగా క్రేజీ చిత్రాల్లో అవకాశాలు అందుకుంటోంది. ఇక ఈ బ్యూటీ ఇన్ స్టా ట్రీట్ యువతరంలో నిరంతరం చిచ్చు పెడుతూనే ఉంది. తాజాగా ఈత దుస్తులలో సమ్మోహన భంగిమతో కట్టి పడేసింది ఈ బ్యూటీ. శివలీకా ఒబెరాయ్ హిందీ చిత్ర పరిశ్రమలో వేగంగా పాపులరవుతున్న అప్ కం నటి. 2019 లో విడుదలైన రొమాంటిక్ థ్రిల్లర్ `యే సాలీ ఆషికి`తో హిందీ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది. ఉత్తమ తొలి చిత్ర నటిగా ఫిలింఫేర్ నామినేషన్ పొందింది. ఈ రొమాంటిక్ డ్రామాకు చెరాగ్ రూపారెల్ దర్శకత్వం వహించారు. జయంతిలాల్ గడా - అమ్రిష్ పూరి ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించారు.




## కాంగ్రెస్‌కు నేను నమ్మకమైన కార్యకర్తని

పార్టీ మార్పు వార్తలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి పదవి ఆశించి భంగపడిన ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, త్వరలోనే పార్టీకి రాంరాం చెప్పబోతున్నారన్న ప్రచారం జోరుగా సాగింది. దీనికితోడు, రాహుల్ గాంధీ ఎవరో తనకు తెలియదన్న సద్గురు జగ్గీ వాసుదేవ్‌తో శివరాత్రి ఉత్సవాల్లో వేదిక పంచుకోవడం సొంత పార్టీలోనే విమర్శలకు కారణమైంది. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ మారబోతున్నారన్న ప్రచారం ఊపందుకుంది. దీంతో స్పందించిన డీకే.. ఈ వార్తలను కొట్టిపడేశారు. కాంగ్రెస్‌కు తాను నమ్మకమైన కార్యకర్తనని, పార్టీపైనా, గాంధీ కుటుంబంపైనా తనకున్న నిబద్ధతను ఎవరైనా ప్రశ్నిస్తే అది వారి భ్రమే అవుతుందన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తాను ఎవరికీ ఎలాంటి షరతులు విధించలేదని, అలాంటి అవసరం కూడా తనకు లేదని డీకే నొక్కి చెప్పారు. కండిషన్లు పెట్టడం, బ్లాక్‌మెయిల్ చేయడం తన రక్తంలోనే లేదన్నారు. కాగా, గత ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి విషయంలో సిద్ధరామయ్య, డీకే మధ్య పోటీ నెలకొంది. చివరికి రెండున్నరేళ్ల చొప్పున సీఎం పీఠాన్ని పంచుకునేందుకు సిద్ధరామయ్య, డీకే అంగీకరించినట్టు అప్పట్లో వార్తలొచ్చాయి. ఇప్పటికీ ఈ అంశంపై చర్చ జరుగుతున్నప్పటికీ అధిష్ఠానం నుంచి మాత్రం ఎలాంటి సమాచారం లేకపోవడంతో పార్టీ వీడాలని డీకే నిర్ణయం తీసుకున్నారన్న ప్రచారం జోరుగా సాగింది. ఇప్పుడీ ఊహాగానాలకు శివకుమార్ చెక్ పెట్టారు.

## గిర్ అభయారణ్యంలో పర్యటించిన ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఉదయం గుజరాత్‌లోని గిర్ అభయారణ్యంలో పర్యటించారు. ఈ రోజు(మార్చ్ 3) ప్రపంచ వన్యప్రాణి దినోత్సం సందర్భంగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటన అనంతరం ప్రధాని జునాగఢ‌లోని ససాన్‌లో జరిగే జాతీయ వన్యప్రాణి బోర్డు సమావేశంలో పాల్గొంటారు.గిర్ అభయారణ్యంలో పర్యటిస్తున్న క్రమంలో ప్రధాని మోదీ స్వయంగా కెమెరాతో అక్కడున్న సింహాలను ఫొటోలు తీయడం విశేషం. ప్రధాని మోదీకి వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫీ అంటే ఇష్టం అనే విషయం తెలిసిందే. గతంలో పలు సందర్భాల్లో కూడా మోదీ కెమెరాతో వన్యప్రాణుల ఫొటోలు క్లిక్‌మనిపించారు.ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియా వద్ద 20.24 హెక్టార్లలో నేషనల్ రెఫరల్ సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ హెల్త్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాలోని 53 తాలుకాల్లో సుమారు 30 చదరపు కిలో మీటర్లలో సింహాల ఆవాసాలు ఉన్నాయి. దీన్ని ఆసియా సింహాల నేలగా కూడా పిలుస్తారు.వరల్డ్ వైల్డ్ లైఫ్ డే సందర్భంగా





ప్రధాని మోదీ గిర్ సందర్శన వన్యప్రాణుల సంరక్షణను మరింత పెంపొందించే అవకాశం ఉంది.

## ది ప్యారడైజ్ : ఒక ల*** కొడుకు కథ!

న్యాచురల్ స్టార్ నాని కెరీర్ లో ఇంకా షూటింగ్ మొదలుకాకుండానే విపరీతమైన అంచనాలు నెలకొన్న సినిమాగా 'ది ప్యారడైజ్' చాలా ప్రత్యేకత సంతరించుకుంది. దసరా రూపంలో వంద కోట్ల బ్లాక్ బస్టర్ ఇచ్చిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈసారి అంతకు మించిన వయొలెన్స్, ఎలివేషన్లతో ఈ ప్యాన్ ఇండియా మూవీ తీస్తానని పలు సందర్భాల్లో చెబుతూ వచ్చాడు. అందుకే అనౌన్స్ మెంట్ టీజర్ మీద అందరి కళ్ళు పడ్డాయి. ఇవాళ ఆ లాంఛనం జరిగిపోయింది. తాను చూపించబోయే కొత్త ప్రపంచం ఎంత హింసాత్మకంగా ఉంటుందో చిన్న శాంపిల్ లాగా శ్రీకాంత్ ఓదెల వంద సెకండ్ల నిడివిలో పరిచయం చేశాడు. కథేంటో చెప్పకపోయినా కాన్సెప్ట్ రివీల్ చేశారు. పక్షుల్లో నిర్లక్ష్యానికి గురైన కాకులను ప్రపంచం ఎప్పుడూ చులకనగా చూస్తుంది. వాటి గురించి ఎవరూ రాయరు. అలా అణిచివేతకు గురైన ఒక జాతిని మేలుకొలిపేందుకు తల్వార్ పట్టిన నాయకుడు (నాని) ఒకడు వస్తాడు. అయితే అతని పుట్టుకే అవమానకరంగా జరిగి ఉంటుంది. జనం ఛీ కొట్టే వేశ్య బిడ్డగా ఆ ఊరిలో అడుగు పెడతాడు. రెండు పొడవాటి జడలతో పై భాగంపై ఆచ్ఛాదన లేకుండా చేతిలో మారణాయుధాలు పట్టుకుని సమూహాన్ని నడిపిస్తాడు.

